TELANGANA RESOURCE CENTRE
"CHANDRAM" 490, St.No.12, Himayatnagar, Hyderabad-500029,Telangana State, Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

**Dt: 17.1.2019**

# పత్రికా ప్రకటన

## మొదలి నాగభూషణశర్మ మరణం..నాటక రంగానికి తీరని లోటు

ప్రముఖ రచయిత, రంగస్థల నటుడు, దర్శకుడు, పరిశోధకుడు ఆచార్య మొదలి నాగభూషణ శర్మ మరణం నాటక రంగానికి తీరని లోటు అని తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఛైర్మన్ మణికొండ వేదకుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం వేదకుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. నాగభూషణశర్మ ఏడు దశాబ్దాలపాటు రంగస్థల నటుడిగా, రచయితగా, దర్శకుడిగా, ఆచార్యుడిగా, పరిశోధకుడిగా విశిష్ట సేవలు అందించి నాటక రంగానికే వన్నె తెచ్చినట్లు కొనియాడారు. 1950 సంవత్సరంలో తన తొలి రచన అన్వేషణతో తన ప్రస్థానాన్ని ప్రారంభించిన నాగభూషణ శర్మ దేశ, విదేశాల్లో సైతం తెలుగు ప్రజలకు నాటక విందు చేయడం గర్వకారణం అన్నారు. ఆయన మధురవాణిగా 50 ప్రదర్శనల్లో నటించడం గర్వకారణం అన్నారు. తెలుగులో 60, ఇంగ్లీష్ లో 28 నాటకాలకు దర్శకత్వం వహించడం నాగభూషణ శర్మ శక్తిని తేటతెల్లం చేస్తుందన్నారు. సాహిత్యం, కళలు, నాటకం, జానపదం, విమర్శలు, అనువాదాలు..ఇలా అన్ని ప్రక్రియల్లో నూ 14 పుస్తకాలను రాయడం గర్వించే పరిణామం అన్నారు. 64 కళారూపాలను ఫోక్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ పుస్తకంగా తీసుకురావడం చాలా గొప్ప సహసం అన్నారు. నాటకరంగ సేవలకుగాను కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారం, రాష్ట్ర ప్రభుత్వ ఎన్టీఆర్ రంగస్థల పురస్కారం, కళారత్న..ఇలా ఎన్నో పురస్కారాలు ఆయన కృషికి మచ్చుతునకలు అని, ఇలాంటి గొప్ప సాహితీ ప్రేమికులు నేడు మన మధ్య లేకపోవడం జీర్ణించుకోలేని పరిణామం అన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సంతాపం తెలిపారు.

**వేదకుమార్ మణికొండ**

ఛైర్మన్

తెలంగాణ రిసోర్స్ సెంటర్

Mob: 9848044713
Email: vedakumar52@gmail.com

***